క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో గల శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయకమిటీ చైర్మన్‌గా సన్న నర్సింహయాదవ్, ధర్మకర్తలుగా గోదాసు శ్రీశైలం, కొండమడుగు శ్రీకాంత్, ఉడుగు శ్రీకాంత్ గౌడ్, బండారు వినోద్‌రెడ్డి, కూతాటి ప్రభాకర్, గొలనుకొండ మమత, బద్దం నర్సింహ, ఒంటిద్దు శేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మర్రి నర్సింహారెడ్డి, పాక మల్లేశ్, భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, రమేశ్, ప్రకాశ్‌రెడ్డి, మహేశ్, నరేందర్, పాల్గొన్నారు.

నూతన పాలకవర్గానికి సన్మానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ నూతన పాలకవర్గాన్ని గురువారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ–గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాపన సంస్థ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళితో పాటు డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సంస్థ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, శ్రీలతశ్రీనివాస్‌చారి, చంద్రశేఖర్, వెంకటేశం పాల్గొన్నారు.

హైమాస్ట్‌లైట్లు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ తన సొంత డబ్బులు రూ. 70వేలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజు, నరేష్, మధు, శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, మల్లేష్, మహిన్, లక్ష్మన్, గోపాలచారి, లింగస్వామి, మల్లేష్, సాంబయ్య, గంగయ్య, సత్తయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కోటేష్

భువనగిరి : పట్టణానికి చెందిన మేడి కోటేష్‌ను బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామిస్తూ గురువారం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మతులు చేయించాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోని ఏటి కాల్వ నుంచి గుంటి చెరువు వరకు వెళ్లే బాటకు మరమ్మతులు చేయించాలని కోరుతూ ఆ గ్రామ అఖిలపక్షం నాయకులు, రైతులు గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, అంబటి విజయ్‌కుమార్, తొంట తిరుపయ్య, కస్తూరి వీరస్వామి, అంబటి నర్సయ్య, శ్రీనివాస్, లెంకల లక్ష్మయ్య, ఎర్రవెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

పర్మిట్ రూమ్‌లపై ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని మద్యం దుకాణాల పర్మిట్ రూమ్‌లపై డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినవారిలో వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమ్మడెల్లి పరశురాములు, ప్రధాన కార్యదర్శి అన్నందాసు మత్స్యగిరి, ఎర్రవెల్లి నాగేశ్వర్, మర్రి కమల్‌నాథ్, ముక్కెర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు

మోత్కూరు : వ్యవసాయ రంగానికి అందించే విద్యుత్ సరఫరాలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి డివిజన్ ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లికార్జున్ హెచ్చరించారు. గురువారం మోత్కూరు సబ్ డివిజన్ కార్యాలయంలో మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల పరిధిలోని ఏఈలు, సిబ్బందితో వ్యవసాయ రంగానికి అందిస్తున్న విద్యుత్ సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ బాలునాయక్, ఏఈలు హుస్సేన్, ప్రభాకర్‌రెడ్డి, శశిధర్, ఉమ పాల్గొన్నారు.

రైతు భూమి స్వాధీనం చేసుకున్న బ్యాంకు సిబ్బంది

గుండాల: మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన రైతు భూమిని స్వాధీనం చేసుకుంటున్నట్లు గురువారం డీసీసీబీ మోత్కూరు శాఖ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. సదరు రైతు మోత్కూరు డీసీసీబీలో తన భూమిని తనఖా పెట్టి రుణము పొంది ఉద్దేశపూర్వకంగానే చెల్లించడం లేదని, సహకార చట్టం 1964 అనుసరించి భూమిని వేలం వేసేందుకు గాను స్వాధీనం చేసుకుంటున్నట్లు బోర్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే ఓ పక్క ప్రభుత్వం రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో బ్యాంకు సిబ్బంది రైతు భూమిని స్వాధీనం చేసుకోవడం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

వెల్మజాల ఎంపీటీసీ భర్త మృతి

గుండాల : మండలంలోని వెల్మజాల ఎంపీటీసీ సంగి అలివేలు భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగి వెంకటాద్రి గుండెపోటుతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్‌లు వెంకటాద్రిలు గురువారం వెంకటాద్రి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదగిరి, దశరథ గుప్తా, మహేందర్‌రెడ్డి, దార సైదులు, ఖలీల్, శోభన్‌బాబు, షర్ఫోద్దీన్, రాజరత్నం, కృష్ణారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

బడి ఇలా.. చదివేది ఎలా..!

- అపరిశుభ్రంగా రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాల
- ప్రహరీ లేక పాఠశాల ఆవరణలో స్వైర విహారం చేస్తున్న పందులు, కుక్కలు
- కంపుకొడుతున్న మూత్రశాలలు, మరుగుదొడ్లు



అపరిశుభ్రంగా ఉన్న పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పందులు



తరగతిగదుల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం

రామన్నపేట : శిథిల భవనం, అరకొర వసతులున్న గదులు, నిర్వహణ లేక కంపుకొడుతున్న మరుగుదొడ్లు, మూత్రశాలలు, చెత్తాచెదారంతో నిండిపోయిన పరసరాలు ఇదీ రామన్నపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల దుస్థితి. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వాలు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఈ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలలో బోధన జరుగుతుంది. ప్రస్తుతం 105మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలను గత నెలరోజులుగా శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోయి అపరిశుభ్రంగా తయారైంది. సమీపంలోని చెరువు నుంచి వస్తున్న దుర్వాసన, పాఠశాల లో పేరుకుపోయి చెత్తా చెదారం మధ్యనే విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలలోని తరగతి గదులను పరిశుభ్రం చేసే వారు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక ఒక్కోసారి తరగతి గదులను ఉపాధ్యాయులు, విద్యార్థులే శుభ్రం చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది.

లోపించిన పారిశుద్ధ్య నిర్వహణ..

పాఠశాలలో పనిచేసే స్వీపర్లు, స్కావెంజర్లను గత ప్రభుత్వం తొలగించి పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతను పంచాయతీలకు అప్పగించింది. గ్రామపంచాయతీ సిబ్బందితో పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేయించుకోవాలని గత ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. అయితే ఇటీవల పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన వచ్చింది. అయితే ప్రత్యేకాధికారుల పాలనలో పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకాధికారుల పాలన మొదలయ్యాక బాలికల పాఠశాలను ఒక్కసారి కూడా శుభ్ర పరిచిన పాపాన పోలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ప్రహరీ లేకపోవడంతో..

ఈ పాఠశాల స్థానిక వెంకటరామయ్య చెరువు సమీపంలో ఉంది. చెరువులో చనిపోయిన జంతువుల కళేబరాలను, చెత్తా చెదారం వేస్తుండడంతో చెరువు నుంచి వచ్చే దుర్గంధంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు తూర్పు, ఉత్తరం భాగంలో ప్రహరీ లేకపోవడంతో పందులు, కుక్కలు పాఠశాల ఆవరణలో స్వైర విహారం చేస్తున్నాయి. పాఠశాలల ఆవరణలు అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

సంత్ సేవాలాల్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భోగ్ భండారు పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, గిరిజన సంఘాల ప్రతినిధులు

భువనగిరిటౌన్ : సంత్ సేవాలాల్ జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని రావిభద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బంజారా కుటుంబాల్లో సేవాలాల్ వెలుగులు నింపారని పేర్కొన్నారు. గిరిజనుల్లో కష్టపడేతత్వం ఉంటుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన కేతావత్ సోమ్‌లాల్ జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. డీసీపీ రాజేశ్‌చంద్ర మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ గిరిజన జాతికి అందించిన సేవలను చిరస్మరణీయమన్నారు. పద్మశ్రీ పురస్కారాలకు మన జిల్లాకు చెందిన కేతావత్ సోమ్‌లాల్ ఎంపికవడం భరత జాతికే గర్వకారణమన్నారు. భగవద్గీతను బంజారా భాషలోకి అనువదించడం గొప్ప విషయమన్నారు. అంతకుముందు భోగ్ భండారు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ ఇన్‌చార్జ్ అధికారి ఎం.ఏ.కృష్ణన్, భువనగిరి, వలిగొండ ఎంపీపీలు నరాల నిర్మల, నూతి రమేశ్, జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బానోతు రాములునాయక్, ఉపాధ్యక్షుడు ధరావత్ సతీష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు గోపీనాయక్, కోశాధికారి రాజేంద్రనాయక్, కార్యవర్గ సభ్యులు, గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

భువనగిరి రూరల్ : మండలంలోని గంగసానిపల్లి గ్రామంలో శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ.2లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు పాశం శివానంద్, సిక్కుల వెంకటేశం, జిలుగు సతీష్‌పవన్, ఎడ్ల శ్రీనివాస్, నాగేష్, ఆనంద్, వెంకటేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని 26వ వార్డులో పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరపాక నర్సింహ, దండు పద్మారావు, బట్టు కొండయ్య, దండు యాదగిరి, ఆడెపు యాదగిరి, కంచెనపల్లి నర్సింగ్‌రావు, దండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మశ్రీ నాగార్జునాచార్యుల ఆధ్వర్యంలో పరివారమూర్తులకు మూలమంత్ర హోమాలు, చండీహోమం, రుద్రహోమం, మహాపూర్ణాహుతి, త్రిశూలస్నానం, పల్లకిసేవ పవళింపు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, ధర్మకర్త ఏళ్ల రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేశం, అప్పం రామేశ్వరం, రాపోలు నర్సింహ, రాపోలు రమేష్, బల్గూరి అంజయ్య, సుక్క శ్రవన్‌కుమార్, సూదుల చంద్రారెడ్డి, కూనూరు రమేష్, పున్న రామలక్ష్మయ్య, అప్పం గోఝెల్, పున్న అమరేందర్ దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి, సూదుల చంద్రారెడ్డి, సిలువేరు యాదగిరి, గుంటోజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ పునః ప్రారంభ వేడుకలు



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ దేవాలయ పునః ప్రారంభ వేడుకలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గణపతి పూజ, గర్తన్యాసం, బీజా న్యాసం, ధాతున్యాసం, యంత్ర ప్రతిష్ఠ, కళా వాహనాములు, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసనం, సంప్రోక్షణ, నేత్రోన్మీలనం, దేవతాపూజలు, శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభం , ఆలయగోపురం, సింహాద్వార ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలను పుష్పగిరి పీఠాధిపతులు మదభినోద్దండ విద్యా శంకరభారతీ ఆధర్యంలో జరిపించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని దంపతులతో పాటు ఎంపీటీసీ యాస కవిత, మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, మాజీ ఎంపీపీ హేమలత, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, గజరాజు కాశీనాథ్, మురారిశెట్టి మల్లేశం, గుండెగాని అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికుల పిల్లలకు టేక్ హోం రేషన్ అందజేయాలి



వలస కార్మికులతో మాట్లాడుతున్న కృష్ణవేణి

మోత్కూరు : వలస కార్మికుల పిల్లలకు టేక్ హోం రేషన్ అందజేయాలని జిల్లా మహిళా శిశు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని పి.కృష్ణవేణి అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. బాలింతలకు, గర్భి ణులు, చిన్నారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఇటుక బట్టీల వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆమె వెంట మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ, చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ కాపర్తి కవిత తదితరులు పాల్గొన్నారు.

కందాల రంగారెడ్డికి నివాళి



రంగా రెడ్డి స్మారక స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనం వద్ద, మండలంలోని రెడ్డిబావి గ్రామంలో గురువారం సీపీఎం నాయకుడు కందాల రంగారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన స్మారక స్థూపం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, ఎండీ.పాష, చీరిక సంజీవరెడ్డి, రాగీరు కిష్టయ్య, కందాల రవీందర్‌రెడ్డి, భీమిడి ప్రభాకర్‌రెడ్డి, గోశిక స్వామి, పల్లె మధుకృష్ణ, తడక మోహన్, బాలయ్య, దాసు, నంధీశ్వర్, కొండె శ్రీశైలం పాల్గొన్నారు.

ఉద్యమకారుడు గడ్డం స్వామికి..

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు చెరు కు సుధాకర్ గురువారం స్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనవెంట నాయకులు ఎస్‌కే చాంద్, నోముల శంకర్, ఎఅనంతచారి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డీఎస్సీ 2008 అభ్యర్థుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి

యాదగిరిగుట్ట: డీఎస్సీ – 2008 అభ్యర్థుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ డీఎస్సీ – 2008 అభ్యర్థులు హరికృష్ణ, రామలింగాచారి, రాంచందర్, ముత్యం సుధాకర్‌లు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. డీఎస్సీ– 2008 అభ్యర్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన పోలెపాక మల్లేశం ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. గురువారం ఏజేఆర్ ఫౌండేషన్ ఆదినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5 వేల ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కప్పల నర్సమ్మ(45) ఇటీవల మృతి చెందింది. మన ఫౌండేషన్ చైర్మన్ నిమ్మల మహేష్ గౌడ్ గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో సర్వే నంబర్ 28లో గల 76 ఎకరాల ప్రభుత్వ భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేసి అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట గ్రామస్తులు నాగపురి యాదగిరి, మాదుగుల ఎల్లయ్య ఉన్నారు.

విరాళం అందజేత

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని బుజి లాపురంలో నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి కల్యాణ వేడుకలకు సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం రూ.10వేల విరాళాన్ని గురువారం ఆలయాల కమిటీ చైర్మన్లు కాసగాని నర్సింహ, బొనుగ ఉపేందర్‌రెడ్డిలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరస్వామి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, చిన్నవెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా



పోల్ షిఫ్టింగ్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన పోల్ షిఫ్టింగ్ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు, అఖిలపక్ష నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు గుర్రం కవిత, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, మలిపెద్ది రజిత, పురుగుల వెంకన్న, వనం స్వామి, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ్మ, నబి, పోలినేని ఆనందమ్మ, ఎంపీడీ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ విభాగం హైదరాబాద్ డీఈ హనుమాన్, ఏఈ శృతి, పైళ్ల సోమిరెడ్డి, రామచంద్రు, అవిలుమల్లు, కంచర్ల యాదగిరిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, కారుపోతుల వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 431లో గల ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహగఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అఖిలపక్షం నాయకులు గడ్డం నర్సింహ్మ, అవిశెట్టి అవిలుమల్లు, రామచంద్రు గౌడ్, అన్నెపు వెంకట్, పులకరం మల్లేషం, మరాటి అంజయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులున్నారు. సత్తయ్య, పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం



మాట్లాడుతున్న చైర్మన్ వస్పరి శంకరయ్య

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.26కోట్ల 03లక్షల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కమిషనర్ కె.లక్ష్మి, కౌన్సిలర్లు వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, బేతి రాములు, కందుల శ్రీకాంత్, రాయపురం నర్సింహులు, దాసి నాగలక్ష్మి, మోర్తాల సునీత, ఎర్ర దయామణి పాల్గొన్నారు.

హాజరుకాని కౌన్సిలర్లు

ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెంది ఐదుగురు కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. తమ వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులపై కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారని తెలిపారు. సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

మహిళల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట



మహిళలను సన్మానిస్తున్న పడాల ప్రియదర్శిని

ఆత్మకూరు(ఎం): మహిళల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భువనగిరి పార్లమెంట్ శక్తి వందన్ అభియాన్ ఇన్‌చార్జ్ డాక్టర్ పడాల ప్రియదర్శిని అన్నారు. గురువారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, జిల్లా కార్యదర్శి లక్కాకుల మాధవి, నాయకులు పులి శ్రావణకుమార్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, లోడి పద్మ, ఏలూరి ధనలక్ష్మి, దండు రాణమ్మ పాల్గొన్నారు.


ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు

తుర్కపల్లి: మండలంలోని గొల్లగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, పాఠశాల స్థల దాత బబ్బూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బింగి మీనాపాండు, ఎంఈఓ క్రిష్ణ, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ప్రతిభాభాషిణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎంఎస్ఓ మాలతి, న్యాయవాది బబ్బూరి హరినాథ్ గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి మేడారంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామం ఊర గుట్టపై ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమనిగౌడ్, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్లు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, గాల్‌రెడ్డి, సట్టు తిరుమలేష్, మేక వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, సంతోష్ గౌడ్, కటుకం స్వామి, రాజయ్య, బోగ పాండురంగం, డొంకెన మహేందర్ గౌడ్, చిన్న వెంకటేశం పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు సమావేశం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలల, కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఇంటర్ విద్యార్థినులు సీనియర్ ఇంటర్ విద్యార్థినులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హెచ్ ఎస్.మణిమాల, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



వేడుకల్లో ఉపాధ్యాయులతో కలిసి ఓంకారానికి దీపారాధన చేస్తున్న విద్యార్థినులు

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన పలువురికి మంజూరైన షాదీముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అంతకు ముందు దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కాలం ఆజాద్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు మజహర్, బెండ శ్రీకాంత్, లాయిఖ్‌అహ్మద్, సయ్యద్ రాషేద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో జిల్లాలోని నిరుపేద ,మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, జిల్లా నాయకులు రేఖల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 22మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, ఎండీ.బాబాషరీఫ్, కొరగోని లింగస్వామి, కొయ్యడ సైదులు, గోపగోని లక్ష్మణ్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, వెంకటయ్య, బొడిగె బాలకృష్ణ, దండ అరుణ్‌కుమార్, ఆంజనేయులు, వెంకటేశం పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి క్రైం : సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మేడారం వెళ్లే వారు నగదు, బంగారు ఆభరణాలు ఇళ్లలో పెట్టి వెళ్లొద్దన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువకులు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే డయల్ 100కు లేదా 8712662733, 8712 662472 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

వలిగొండ: మండలంలోని దుప్పెల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి వల్లపు రామలింగయ్య ఈ నెల 19వ తేదీన ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి రాలేదు. రెండు రోజులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతడి భార్య లింగమ్మ గురువారం వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ లాల్ తెలిపారు. అయితే రామలింగయ్య గురువారం వలిగొండలో బస్సు దిగి వెళ్తుండగా పోలీసులు గమనించి విచారించడంతో మేడారం జాతరకు వెళ్లి తిరిగి వస్తున్నానని పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు వెంటనే రామలింగయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అతడిని వారికి అప్పగించారు.

పిల్లలను ఎత్తుకెళ్లేవారనుకుని..

- అనుమానితుడిని చితకబాదిన స్థానికులు

బీబీనగర్: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గురువారం రాత్రి ఇద్దరు అనుమానిత వ్యక్తులు ఇంటి బయట ఆడుకునే పిల్లలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు అనుమానం రావడంతో స్థానికులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఒకరు దొరికారు. మరొకరు పరారయ్యాడు. దీంతో నిజంగానే దొంగలే అన్న అనుమానం స్థానికులలో మరింతగా బలపడడంతో దొరికిన వ్యక్తిని చితకబాది తాడుతో కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గత వారం రోజులుగా మండలంలో పిల్లలను ఎత్తుకెళ్లే ముఠా సంచరిస్తుందని అక్కడక్కడ అనుమానితులను పట్టుకొని కొడుతున్నట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నా పోలీసులు సరైన దృష్టి సారించడం లేదంటూ స్థానికులు వాపోతున్నారు.